క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

హన్మకొండ : హనుమకొండ టౌన్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నేడు(శుక్రవారం) విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి గురువారం తెలిపారు. టీకుల గూడెం వ్యవసాయ క్షేత్రాల పరిధిలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, విద్యారణ్యపురి, పలివేల్పుల సీఆర్పీఎఫ్, కేయూ పోలీస్ స్టేషన్ ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పరామర్శ

మడికొండ : గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ రాంపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తొట్టె సదానందం తండ్రి శంకరయ్య గురువారం అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా శంకరయ్య మృతదేహంపై స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు దాసు, రాజు, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

'న్యాయం చేయాలని వినతి'

ఖిలా వరంగల్ : భూ అక్రమణకు పాల్పడిన కబ్జాదారులపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని బాధితుడు ఇక్బాల్ రాష్ట్ర మంత్రి కొండా సురేఖను కోరారు. గురువారం రంజాన్ సందర్భంగా ఖిలా వరంగల్ ఈద్గాకు వచ్చిన మంత్రిని కలిసి ఇక్బాల్ వినతిపత్రం అందజేశాడు. వరంగల్ 36వ డివిజన్ చింతల్‌లో 444 సర్వే నంబర్‌లోని 277 గజాల స్థలాన్ని కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేపడుతున్న విషయంపై మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేశానని, కబ్జాదారులపై చర్యలు తీసుకోవడం లేదని బాధితుడు మంత్రికి విన్నవించాడు. స్పందించిన మంత్రి సురేఖ వెంటనే బందోబస్తులో ఉన్న సీఐ మల్లయ్యను వాస్తవాలు పరిశీలించి బాధితుడికి న్యాయం చేయాలని ఆదేశించారు.

యువకుడి అదృశ్యం

ఖిలా వరంగల్ : వరంగల్ మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని రంగశాయిపేటకు చెందిన ఓ యువకుడు అదృశ్యమయ్యాడు. ఇన్‌స్పెక్టర్ మల్లయ్య కథనం ప్రకారం.. రంగశాయిపేటకు చెందిన మచ్చ కుమారస్వామి కుమారుడు రాజు (20) బుధవారం ఉదయం పని ఉందని ఇంటి నుంచి వెళ్లి సాయంత్రమైన తిరిగి రాలేదు.దీంతో రాజు తండ్రి కుమారస్వామి ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.


మడికొండ: మసీదులో నమాజ్ చేస్తున్న ముస్లింలు


శుభాకాంక్షలు తెలుపుతున్న నాయిని, సిరిసిల్ల తదితరులు


కాజీపేట: సామూహిక వేడుకల్లో పాల్గొన్న ముస్లింలు

మతసామరస్యానికి ప్రతీక రంజాన్

కాజీపేట : మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అని పలువురు వక్తలు అన్నారు. కాజీపేట 63వ డివిజన్ ఏఆర్ఆర్ నగర్ కాలనీ శివారులోని ఈద్గా మైదానంలో రంజాన్ పర్వదినం సందర్భంగా గురువారం ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కులమతాలకు అతీతంగా అలింగనం చేసుకుంటు ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పట్టణంలోని పలు మసీదుల్లో నమాజ్ అనంతరం ఈద్గా మైదానంలో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జమమసీదు మతగురువు షేక్ మహబూబ్ రెహమాన్ రంజాన్ పండుగా విశేషాలను తెలుపుతూ ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు.


హన్మకొండ: ఎన్జీఓస్ కాలనీలోని ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

రంజాన్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ

దేశాయిపేట : రంజాన్ పండుగను పురస్కరించుకుని గురువారం ఎల్‌బీనగర్‌లో టీపీసీసీ కార్యదర్శి మహ్మద్ అయూబ్ ఇచ్చిన విందులో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీని అయూబ్ కుటుంబ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో 21వ డివిజన్ కార్పొరేటర్ మహ్మద్ ఫుర్కాన్, నాయకులు గోపాల నవీన్‌రాజు, తోట హరీష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

ఉర్సు దర్గా పీఠాధిపతికి మంత్రి శుభాకాంక్షలు

కరీమాబాద్ : రంజాన్ వేడుకల్లో భాగంగా గురువారం రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఉర్సు దర్గా పీఠాధిపతి ఉబేద్‌బాబా, నవీద్‌బాబాల కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. దర్గా సమీపంలోని వారి ఇంటికి వెళ్లిన మంత్రి సురేఖ రంజాన్ ప్రత్యేక వంటకమైన షీర్ ఖుర్మాను స్వీకరించారు.

మడికొండ : కాజీపేట మండలంలోని మడికొండ, రాంపూర్ ఇండస్ట్రియల్ ఏరియా, ఉనికిచర్ల, టేకులగూడెం తదితర గ్రామాల్లో గురువారం రంజాన్ వేడుకలు ముస్లింలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముస్లిం మతగురువు నసీర్ జామల్, ఉపాధ్యక్షుడు ఫారుఖ్, సెక్రటరీ ఇస్మాయిల్, ముఖీమ్, సహబీర్, షఫీ, పెద్దలు జమలుద్దీన్, గౌస్, ఇబ్రహీం, అజీజ్, వాజీద్, ఫారుఖ్, చోటు, మతపెద్దలు పాల్గొన్నారు.


అలాయ్‌బలాయ్ తెలుపుకుంటున్న చిన్నారులు

హసన్‌పర్తి : రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. హసన్‌పర్తితో పాటు నాగారం, వంగపహాడ్, అర్వపల్లి, భీమారం, చింతగట్టు క్యాంప్, మునిపల్లి, ఎల్లాపురం, గోపాలపురం, గుండ్లసింగారం గ్రామాల్లోని ప్రార్థన మందిరాల్లో ఉదయం ప్రత్యేక నమాజ్‌ను ఆచరించారు. ఈసందర్భంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హిందూ సోదరులు కూడా తమ ముస్లిం సోదరులతో అలాయ్ బలాయ్ చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ముస్లింలతో కలిసి పాయసాన్ని ఆరగించారు.


కరీమాబాద్: శుభాకాంక్షలు తెలుపుతున్న సురేఖ


దేశాయిపేట: రంజాన్ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి, నాయకులు


హసన్‌పర్తిలో..


కాజీపేట దర్గాలో.. గ్రీన్ స్టార్ యువకులు

'నిధుల బదిలీ జరగలేదు'


మెట్టుగుట్ట ఆలయ సమావేశంలో పాల్గొన్న భక్తులు, కమిటీ సభ్యులు

మడికొండ : వరంగల్ మహానగరంలోని ప్రాచీన దక్షిణ కాశీగా పిలువబడుతున్న మెట్టు రామలింగేశ్వరస్వామి దేవాలయం నుంచి ఏవిధమైన నిధులు బదిలీ చేయలేదని ఆలయ ఈఓ కె.శేషు భారతి పేర్కొన్నారు. ఇదే విషయంపై గురువారం ఆలయంలోని కార్యాలయంలో ఈఓ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓ శేషుభారతి మాట్లాడుతూ ఇప్పటి వరకు నిధుల బదిలీ పై ఏవిధమైన ఉత్తర్వులు రాలేదన్నారు. నిధులు దేవస్థాన బ్యాంకు ఖాతాలో ఫిక్స్ డిపాజిట్ల రూపంలో ఉన్నాయన్నారు. అలాగే శివాలయం , రామాలయం రెండు ఆలయాలను వేర్వేరుగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. దేవాలయాల విలీనం అనే విషయం కూడా జరగదని అన్నారు. అలాగే ఆలయంలోని అర్చక, ఉద్యోగులకు భద్రత కల్పించేందుకు దేవాదాయ శాఖ కమిషనర్‌ను కోరనున్నట్లు తెలిపారు. ఆలయంపై జరుగుతున్న ప్రాకార మంటప నిర్మాణం విషయంలోను దేవాదాయశాఖ ఇంజనీరింగ్ విభాగం నుంచి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, ఉప కార్య నిర్వాహక ఇంజనీర్ రమేష్ సందర్శించి ఈఓకు పలు సూచనలు చేశారు. నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించే విధంగా చూడాలన్నారు. అయితే ఆలయంలో ఏం జరుగుతుందని? ఎవరికి అంతుపట్టని విషయం రెండు, మూడు రోజులుగా వివిధ దినపత్రికలలో వస్తున్న వార్తల విషయంలో భక్తులు, గ్రామస్తులు తీవ్ర అందోళన చెందుతున్నారు. చైర్మన్ పైడిపాల రఘుచందర్, అర్చకులు రాగిచేడు అభిలాష్‌శర్మ, పరాశరం విష్ణువర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణశర్మ, ధర్మకర్తలు బైరి రాజుగౌడ్, వస్కులుమ, దండిగం శ్రీనివాసు, రొడ్డ దయాకర్, బోగి కేదారి, మాడిశెట్టి జ్ఞానేశ్వరీ, స్థానిక భక్తులు సట్ల నర్సింహ, టి.కరుణాకర్‌రెడ్డి, పల్లపు అశోక్, బోగి సురేష్, జయరాజ్, వెంకటేశ్వర్లు, రాజు, మహేశ్వర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపునకు సైనికుల్లా పోరాడాలి

మడికొండ : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఉద్యమకారులు సైనికుల్లా పోరాడాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. గ్రేటర్ వరంగల్ 46వ డివిజన్ పరిధిలోని మడికొండలో గురువారం తెలంగాణ ఉద్యమకారుల సమావేశం నిర్వహించారు. ఉద్యమకారుడు గంగారపు వీరేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈసమావేశంలో సీనియర్ నాయకులు మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రజల్లో క్యాడర్ బలంగా ఉందని, ఉద్యమకారులు, ముఖ్యనాయకులు పార్టీ వెంటే ఉన్నారని పేర్కొన్నారు. సమావేశంలో వస్కుల దేవేందర్, గడ్డం ఐలయ్య, రాసమల్ల రాజు, వెంకటస్వామి, బరిగల కృష్ణమూర్తి, పైడిపాల రవీందర్, కాలేశ్వరపు రాజేందర్, గాండ్ల బిక్షపతి, ఈదురు అనిల్, మాచర్ల విజయ్, పల్లపు రాజ్‌కుమార్, పల్లపు అశోక్, నర్ర రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రాముడి జీవితం మానవాళికి ఆదర్శం

కాజీపేట : మానవాళికి మంచి జరగాలనే ఆకాంక్షతో మహావిష్ణువు శ్రీరామచంద్రుడిగా జన్మించి అవతార పురుషుడిగా ప్రజలచే కొలువబడుతున్నట్లు అయినవోలు రాధాకృష్ణ శర్మ తెలిపారు. గురువారం కాజీపేట పట్టణంలోని స్వయంభు శ్వేతార్క మూల గణపతి దివ్య క్షేత్రం ఆవరణలో శ్రీరామ నవమి నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని హిందూ మతంలో రామయణ ప్రాశస్త్యం అనే అంశంపై ఉపన్యాసించారు.

కరపత్రం ఆవిష్కరణ

ఖిలా వరంగల్ : శ్రీరామనవమి సందర్భంగా ఈనెల 17న వరంగల్ శంభునిపేట విశ్వనాథ కాలనీలోని అభయాంజనేయస్వామి దేవాలయంలో జరగనున్న సీతారామచంద్రస్వామి కల్యాణ మహోత్సవ ఆహ్వాన కరపత్రాన్ని గురువారం ఆలయ చైర్మన్ కర్నె రవీందర్ ఆవిష్కరించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ విలాసాగర్ కుమారస్వామి, చలమల సత్యనారాయణ, రవికుమార్, కర్నె వాసుదేవ్, గన్నోజు రుక్మాచారి , సీహెచ్ జగదీశ్వర్, సదానందం, సంజు బండారి భాస్కర్ సాంబార్ రమేష్, బిల్లా ప్రభాకర్, కొముదవెల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాముడు పితృవాక్య పరిపాలకుడు

హన్మకొండ కల్చరల్ : శ్రీరాముడు పితృవాక్య పరిపాలకుడని, తండ్రి మాట జవదాటని శ్రీరాముడి వ్యక్తిత్వం గొప్పదని ప్రముఖ సంస్కృత పండితుడు సముద్రాల శఠగోపాచార్యులు అన్నారు. గురువారం హనుమకొండలోని ఏకశిల పార్కు సీతారామచంద్ర ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీమద్రామాయణ సప్తాహంలో భాగంగా రెండో రోజు శఠగోపాచార్యులు ధార్మికోపన్యాసం చేస్తూ ఆయోధ్యకాండలోని విశేషాలను వివరించారు. కార్యక్రమంలో టీటీడీ కార్యక్రమ నిర్వాహకులు రామిరెడ్డి కృష్ణమూర్తి, దేవాలయ ప్రధానార్చకులు డింగిరి శ్రీనివాసచార్యులు, ఆలయ చైర్మన్ అరుణరెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


ధార్మికోపన్యాసం చేస్తున్న శఠగోపాచార్యులు

సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే


వరంగల్ అర్బన్: బల్దియా ప్రధాన కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఉద్యోగులు


కాజీపేట: వేడుకలో బీసీ సంఘం నాయకులు


హనుమకొండ: ఎన్పీడీసీఎల్ కార్యాలయంలో ..

హన్మకొండ : మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త అని ఎన్పీడీసీఎల్ ఇన్‌చార్జ్ డైరెక్టర్లు బి.అశోక్ కుమార్, టి.సదర్‌లాల్, వి.మోహన్‌రావు, వి.తిరుపతి రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ నక్కలగుట్టలోని టీఎస్ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీజీఎంలు సి.ప్రభాకర్, టి.మధుసూదన్, కిషన్, రాజు చౌహాన్, అశోక్, రవీంద్రనాథ్, కంపెనీ కార్యదర్శి కె.వెంకటేశం, జీఎంలు, అధికారులు పాల్గొన్నారు.

ములుగు రోడ్డు జంక్షన్‌లో..

రామన్నపేట : వరంగల్ ములుగు రోడ్డు జంక్షన్‌లో గురువారం జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిద్దెపాక ఎల్లయ్య హాజరై పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రవీందర్, దుర్గాప్రసాద్, వీరబోయిన తిరుపతి, దరిగి శ్రీనివాస్, రంజితం హరి, శంకర్, మనోహర్ పాల్గొన్నారు.

బల్దియా ప్రధాన కార్యాలయంలో..

వరంగల్ అర్బన్ : బల్దియా ప్రధాన కార్యాలయంలో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలో కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్ అధ్యక్షతన జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, మహనీయుడు, సంఘసేవకుడు మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు. కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి రమేష్, సూపరింటెండెంట్ ఆనంద్, జేఏసీ అధ్యక్షుడు గౌరీ శంకర్, ప్రధాన కార్యదర్శి గోల్కొండ శీను, మోరే రమేష్, దేవేందర్ ప్రసాద్, నాగుల శ్రీకాంత్, దొడ్డిపాటి రాజేందర్ పాల్గొన్నారు.



కేయూ: పూలే దంపతుల విగ్రహాలకు పూలమాల వేస్తున్న సమ్మయ్య, వివిధ సంఘాల బాధ్యులు

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

కాజీపేట : కాజీపేట విష్ణుపురిలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను బీసీ బహుజన సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రతాపగిరి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి పండ్లు, స్వీట్లను ప్రజలకు పంపిణీచేశారు. బర్కం రాంమోహన్, దాడబోయిన మీరాస్వామి, వెలకంటి రాజనంద, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కేయూలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో..

కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో గురువారం జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవన్‌లో..

ఖిలా వరంగల్ : వరంగల్ శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవన్‌లో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ల్యాదల్ల శరత్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మస్క సుధీర్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ప్రతినిధులు జగదీష్, శివకుమార్, సంతోష్, ప్రభాస్, అభిరామ్,రాజు ఖలీల్ సందీప్. సుమన్, శ్రీకాంత్, అనిల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.


హసన్‌పర్తి: నివాళులర్పిస్తున్న నాయకులు

హసన్‌పర్తి : జ్యోతిరావు పూలే జయంతిని నగరంలోని ఒకటో డివిజన్ ముచ్చర్లలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సీహెచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, చిర్ర రాజేష్, సుమన్, కుమార్ రెడ్డి, శ్రవణ్, వెంకటేష్, సతీష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.


ఖిలా వరంగల్: నివాళులర్పిస్తున్న శరత్


కాజీపేట రూరల్: బోడగుట్టలో..


కేయూ క్యాంపస్: టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

వైభవంగా ఉర్సు

- భారీ ఊరేగింపుతో చేరుకున్న గంధం
- హజ్రత్ హాజీ కలందర్ బాబా దర్గాపై పట్టు వస్త్రాలు కప్పిన అధ్యక్షుడు మహ్మద్ మాషూక్


దర్గాలో ప్రార్థన చేస్తున్న ఎండీ మాషూక్

ఖిలా వరంగల్ : వరంగల్ ఉర్సు కరీమాబాద్ షామీర్‌పురలో చారిత్రకమైన హజ్రత్ హాజీ కలందర్ బాబా గంధం, ఉర్సు ఉత్సవాలు గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. దర్గా అధ్యక్షుడు మహ్మద్ మాషూక్ ఆధ్వర్యంలో గంధం, ఉర్సు ఉత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా కరీమాబాద్ షామీర్‌పుర వీధుల్లో ముస్లింలు నృత్యాలు, ఫకీర్ల విన్యాసాలతో (సందల్) గంధం ఊరేగింపు నిర్వహించారు. ఇందులో భాగంగా ముస్లింలు ఎదురేగి మొక్కులు సమర్పించుకున్నారు. మత పెద్దలు భక్తులను ఉద్దేశించి అధ్యాత్మిక ప్రసంగాలు చేశారు. ఈ కార్యక్రమంలో మతపెద్దలు యాకూబ్ పాషా, సులేమాన్, అక్బర్, ఖాజాపాషా, గౌస్, తాజ్‌పాషా, సలీమ్ పాషాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మోదీ కృషితోనే వరంగల్ స్మార్ట్‌సిటీ

- బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేశ్

ఖిలా వరంగల్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృషితోనే వరంగల్ మహానగరం స్మార్ట్ సిటీగా అభివృద్ధి చెందిందని బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేశ్, బీజేపీ రాష్ట్ర నేత, అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్‌లో వాకర్స్‌ను కలిసి మోదీ నాయకత్వాన్ని బలపరచాలని అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడారు. కోటలో పర్యాటకుల కోసం లేజర్ లైటింగ్ షో, రైల్వే వ్యాగన్ పరిశ్రమ ఏర్పాటు చేసిన ఘనత మోదీదేనన్నారు. బీజేపీకి ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. అనంతరం రాతికోటపై యోగాసనాలు వేశారు. బీజేపీ నాయకులు రత్నం సతీషా, బన్న ప్రభాకర్, మాదాసి రాజు, రంజిత్‌కుమార్, సిద్దం నరేష్, కృష్ణకిషోర్, మార్టిన్ లూథర్, తాబేటి వెంకట్‌గౌడ్, కందిమల్ల మహేష్, ఆంకాల జనార్ధన్, అమర్‌నాథ్, ఉప్పాల శ్రీనివాస్, నాగరాజు, రాజ్‌కుమార్, తోట సురేష్, సుధాకర్, జన్ను నాగరాజు, కార్యకర్తలు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో అధికారంలోకి వస్తాం..

హసన్‌పర్తి : కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తోందని ఆ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి అరూరి రమేశ్ జోస్యం చెప్పారు. తెలంగాణలో పది స్థానాలు కై వసం చేసుకోని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని కూల్చి బీజేపీ జెండా ఎగురవేస్తామన్నారు.


కోటలో వాకర్స్‌తో మాట్లాడుతున్న రమేశ్, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, గంట రవికుమార్

బీజేపీ హసన్‌పర్తి మండల ముఖ్యకార్యకర్తల సమావేశం గురువారం ఎంఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బీజేపీ పాలనలోనే తెలంగాణ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ఫోర్ లైన్ రోడ్లను విస్తరింపజేసిన ఘనత మోదీ సర్కార్‌కు దక్కుతోందన్నారు. స్మార్ట్ సిటీ కింద వరంగల్‌కు రూ.32కోట్లు కేటాయించినట్లు చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో తనకు ఓటు వేసి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.

బీజేపీలో పలువురి చేరిక

హసన్‌పర్తి మండలంలోని అర్వపల్లికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు గురువారం బీజేపీలో చేరారు. ఈసందర్భంగా అరూరి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్లమెంట్ ప్రభారి మురళీగౌడ్, జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, పార్లమెంట్ కన్వీనర్ కుమారస్వామి, అసెంబ్లీ కన్వీనర్ కేశవారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామచంద్రారెడ్డి, జెడ్పీటీసీ సునీత, పీఏసీఎస్ చైర్మన్ జక్కు రమేష్, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ



రామన్నపేట : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఇంటర్‌నేషనల్ వైశ్య ఫెడరేషన్(ఐవీఎఫ్) ఆధ్వర్యంలో 11 మంది పేద ముస్లిం మహిళలకు జీవనోపాధి కోసం కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. మట్టెవాడలోని ఐవీఎఫ్ జిల్లా కార్యాలయంలో గురువారం ఆరవైశ్య జాతీయ నాయకులు గట్టు మహేష్‌బాబు, గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నాగరాజు, ముఖ్య అతిథులుగా హాజరై కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐవీఎఫ్ అధ్యక్షుడు పుల్లూరి మధు మాట్లాడారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎండి ముదసిర్ తదితరులు పాల్గొన్నారు.